# MODEL PAPER FOR
# SSC PUBLIC EXAMINATIONS - 2022

## సాంఘికశాస్త్రం : PAPER - I&II

(Telugu Version)

| Class : X | గరిష్ఠ మార్కులు : 100 | సమయం : 3 గం॥ 15 ని॥లు |
|---|---|---|

**సూచనలు :**

1. **జవాబులు రాయడానికి 3 గంటల సమయం కేటాయించబడింది. దీనికి అదనంగా ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥ల సమయం ఇవ్వబడుతుంది.**
2. **జవాబులన్నిటినీ ప్రత్యేకంగా ఇవ్వబడిన ఆన్సర్ బుక్‌లెట్‌లో మాత్రమే రాయవలెను.**
3. **ప్రశ్నపత్రంలో నాలుగు సెక్షన్‌లు కలవు**
4. **సెక్షన్ IV లో అంతర్గత ఎంపికకు అవకాశం కలదు.**
5. **33వ ప్రశ్నలో A మరియు B (భారతదేశ పటము మరియు ప్రపంచ పటము) రెండింటికీ విడివిడిగా జవాబులు ఇవ్వవలెను.**

## SECTION - I

***Note :*** **12 × 1 = 12 మా**

*1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.*

*2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.*

1. భారతదేశం యొక్క ఏవైనా రెండు ప్రధాన భూస్వరూపాల పేర్లను తెలపండి.
2. తప్పుగా జతపరచబడిన దానిని గుర్తించండి.
   - ✷ ప్రాథమిక రంగము – గనులు
   - ✷ ద్వితీయ రంగము – మత్స్య పరిశ్రమ
   - ✷ తృతీయ రంగము – బ్యాంకులు
3. మొదటి జతలోని అంశాల మధ్యగల సంబంధం ఆధారంగా రెండవ జతలోని ఖాళీని పూరించండి.
   భారతదేశపు ఉత్తర భాగము : సమశీతోష్ణ మండలం :: భారతదేశపు దక్షిణ భాగము : ____________________
4. సింధూనది యొక్క ఏవైనా రెండు ఉపనదుల పేర్లను తెలపండి.
5. 2011 జనాభా లెక్కలననుసరించి క్రింది వానిని జతపరచండి.

| రాష్ట్రము | | జనసాంద్రత |
|---|---|---|
| i) బీహార్ | ( ) | a) 308 |
| ii) అరుణాచల్ ప్రదేశ్ | ( ) | b) 1106 |
| iii) ఆంధ్రప్రదేశ్ | ( ) | c) 17 |

6. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మొదటిగా ప్రారంభించబడిన రాష్ట్రము ____________________
   (ఖాళీని పూరించండి)
7. I.L.O ను విస్తరించండి.
8. యు.ఎస్.ఎస్.ఆర్. అనుభవంతో స్ఫూర్తి పొందిన ఇద్దరు భారతీయ నాయకుల పేర్లను తెలపండి.

9. క్రింది వానిలో గాంధీజీతో సంబంధం లేనిది :

- ✺ శాంతిని కోరుతూ అడాల్ఫ్ హిట్లర్‌కి లేఖ రాయడం.
- ✺ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించడం
- ✺ స్వతంత్ర భారతదేశం యొక్క తొలిగణతంత్ర దినం నిరాహార దీక్షలో గడపడం.

10. హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని ఏ పార్టీ, ఏ రాష్ట్రంలో మొదలుపెట్టింది ?

11. **క్రింది సమాచారం ఆధారంగా దిగువ ప్రశ్నకు జవాబు నివ్వండి.**

| బ్రిటీష్ రాజు | భారతదేశ అధ్యక్షుడు |
|---|---|
| – వారసత్వంగా వస్తారు | – ఎన్నికల ద్వారా వస్తారు |
| – నిర్దిష్ట పదవీకాలం లేదు | – 5 సంవత్సరాల పదవీకాలం |

ప్రశ్న : భారతదేశాన్ని 'గణతంత్ర'గా ఎందుకు పిలుస్తారు ?

12. రష్యా దేశం విస్తరించి ఉన్న రెండు ఖండాల పేర్లను తెలపండి.

## SECTION - II

***Note :*** **8 × 2 = 16 మా**

*1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.*

*2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.*

---

13. ఉపరితలవాయు ప్రవాహం శీతోష్ణస్థితిని ఏవిధంగా ప్రభావితం చేస్తుంది ?
14. తుంగభద్ర నదీ జలాలను పంచుకునే రాష్ట్రాల పేర్లను తెలపండి ?
15. భారతదేశంలో జనాభా విస్ఫోటనమునకు గల కారణాలను తెలపండి.
16. "యుద్ధంలో గెలిచిన దేశాలు కూడా దెబ్బతింటాయి" – వ్యాఖ్యానించండి.
17. 1991 ప్రాంతంలో భారత ప్రభుత్వం విదేశీ వ్యాపారము, పెట్టుబడులపై గల పరిమితులను ఎందుకు తొలగించింది ?
18. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపే ఏవైనా రెండు నినాదాలను రాయండి.
19. క్రింది సమాచారాన్ని బార్‌గ్రాఫ్ (చిత్తుపటంలో) చూపండి.

    *"భారత రాజ్యాంగం 1951–60 దశాబ్దంలో 7 సార్లు, 1961–70 దశాబ్దంలో 15 సార్లు సవరించబడింది"*
20. క్రింది దేశాలను తూర్పు నుండి పడమరకు అమర్చండి.

    | |
    |---|
    | అమెరికా, రష్యా, బ్రిటన్, జపాన్ |

## SECTION - III

***Note :*** **8 × 4 = 32 మా**

*1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.*

*2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.*


---

21. దక్కన్ పీఠభూమి సరిహద్దులను తెలపండి.
22. వాతావరణము, శీతోష్ణస్థితుల భేధమేమి ?
23. తీవ్ర ఆర్థికమాంద్యం యొక్క ఫలితాలను పేర్కొనండి.
24. 'విధాన పక్షవాతం' (Policy Paralyses) అని దేనిని పిలుస్తారు ? వివరించండి.
25. స్వాతంత్ర్యానంతరం తొలి 30 సంవత్సరాలలో భారతదేశం సాధించిన విజయాలను తెలపండి.
26. జాతీయోద్యమంలో సుభాష్‌చంద్రబోస్ పాత్రను ప్రశంసించండి.

27. క్రింది సమాచారం ఆధారంగా మీ పరిశీలనలను తెలపండి.

| ఆయా రంగాలలో ఉపాధి పొందుతున్న కార్మికుల శాతం. | | | |
|---|---|---|---|
| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవలు |
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |

29. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.




i) పీడనానికీ, పవనాలకు మధ్యగల సంబంధాన్ని తెలపండి.

ii) భారతదేశంలో వీచే రెండు ఋతుపవనాలను తెలపండి. వీటిలో దేశపు అత్యధిక సాంవత్సరిక వర్షపాతానికి కారణమయ్యే ఋతుపవనమేది ?

## SECTION - IV

***Note :*** **5 × 8 = 40 మా**

*1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలి.*

*2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.*

---

29. '2013 జాతీయ ఆహార భద్రతా చట్టం' గురించి వివరించండి.

**(లేదా)**

భారతదేశంపై శీతోష్ణస్థితి మార్పుల ప్రభావాన్ని గురించి వివరించండి.


30. "ఆర్థిక మాంద్యం తరువాత జర్మనీ పరిస్థితిని హిట్లర్ తెలివిగా తనకు అనుకూలంగా వాడుకున్నాడు" - ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా ? మీ జవాబును సమర్థించుకోండి.

**(లేదా)**

భారతదేశంలో బ్రిటీష్‌వారు అనుసరించిన 'విభజించి పాలించు' విధానంపై వ్యాఖ్యానించండి.

31. క్రింద ఇవ్వబడిన గ్రాఫ్‌ను విశ్లేషించండి.

*రేఖాచిత్రం : భారతదేశం, పాకిస్తాన్‌ల సైనిక ఖర్చు*



**(లేదా)**

**క్రింది సమాచరం ఆధారంగా దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.**

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, జూలై 28 | ● *1914* |
| రష్యా విప్లవం | ● *1917* |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | ● *1918* |
| వర్సయిల్స్ ఒప్పందం | ● *1919* |
| నానాజాతి సమితి ఏర్పాటు | ● *1919* |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | ● *1933* |
| రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం | ● *1939* |
| రష్యాపై జర్మన్ దండెత్తటం | ● *1941* |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | ● *1945* |
| రెండవప్రపంచయుద్ధంముగింపు,ఆగస్టు | ● *1945* |

i) మొదటి ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలయింది ? ఎప్పుడు ముగిసింది ?

ii) రెండు ప్రపంచ యుద్ధాల తరువాత ఏర్పడిన శాంతి సంస్థల పేర్లను తెలపండి.

iii) రెండవ ప్రపంచ యుద్ధమునకు తక్షణ కారణం తెలపండి.

iv) బోల్షివిక్ విప్లవం ఏ సంవత్సరంలో సంభవించింది ? ఆ విప్లవానికి నాయకత్వం వహించినదెవరు ?

32. ప్రస్తుత భూగర్భ జల చట్టాలను ఎందుకు మార్చాలో వివరించండి.

**(లేదా)**

భారతదేశంపై ప్రపంచీకరణ ప్రభావాన్ని వివరించండి.

33. **A) క్రింది వానిని భారతదేశపటంలో గుర్తించండి.**

1) చెన్నై | 2) హిమాలయ పర్వతాలు

3) హిమాచల్ ప్రదేశ్ | 4) కన్యాకుమారి

**(లేదా)**

5) అండమాన్ నికోబార్ దీవులు | 6) గంగానది

7) థార్ ఎడారి | 8) అనైముడి శిఖరం

33. **B) క్రింది వానిని ప్రపంచపటంలో గుర్తించండి.**

1) పోర్చుగల్ | 2) పసిఫిక్ మహాసముద్రము

3) పోలండ్ | 4) ఇటలీ

**(లేదా)**

5) న్యూయార్క్ | 6) ఈజిప్ట్

7) గ్రీస్ | 8) నేపాల్